# జ్యోతిషంలో లేని యోగం...
# రత్నధారణతో సాధ్యం కాదు...

పేరు: రామాయణం నాగప్రసాద్
పుట్టినతేది: 17-11-1974
పుట్టిన సమయం: ఉదయం 5-40 ని॥
(తెల్లవారితే ఆదివారం)
జన్మస్థలం: కన్నాయ కుముదవల్లి (ఇరగవరం మండలం)

మేడమ్, నాకు వివాహం ఎప్పుడవుతుంది? నా సమస్యలు తీరాలంటే నేను ధరించాల్సి రత్నం ఏమిటి? మీ విశ్లేషణ చాలా బాగుంటుంది. చిన్నవయస్సులో మీ ఈ ప్రతిభకు మనః పూర్వక నమస్సుమాంజలులు. నేను జీవితాంతం పదిమందికి సేవచేయాలనుకుంటున్నాను. ప్రస్తుతం నా సంపాదన సరిపోవడం లేదు. ఈ సంపాదన బాగా పెరిగి (నాకోసం కాదు) పదిమందికీ ఉచితంగా వైద్యం చెయ్యాలని నా ఆశ. ఇది ఎప్పటికీ చెయ్యలనేదే నా సంకల్పం. ఇంకా చాలా పనులు చెయ్యాలి. దానికి తగిన సంపాదన ఆ భగవంతుడు కల్పించాలని ప్రార్థించండి. నాకు వివాహం జరుగకపోయినా ఫరవాలేదు. కానీ జీవితాంతం పదిమందికోసం బతకాలనే నా సంకల్పం నెరవేరాలని మీ మంచి మనసుతో ప్రార్థించండి. – ప్రసాద్

2012 జూన్ నుండి 2014 ఫిబ్రవరిలోగా మీ వివాహం తప్పకుండా జరుగుతుంది.

పరిహారాలు:

★ తూర్పు ముఖం అస్సలు పనికిరాదు. బహుశ మీ జాతకం ప్రకారం తూర్పు ముఖంలో గాని, తూర్పులో ఏదైనా ఇబ్బంది ఉంటే... అనగా... తూర్పు తెగటం, తూర్పులో ప్రవేశం, తూర్పులో వీధిశూల, ప్రక్కవారితో కామన్వాల్... ఇలా ఏదైనా ఇబ్బంది తప్పక ఉండి ఉంటుంది. అది వెంటనే సరిచేయండి.

★ ప్రతి ఆదివారం నవగ్రహ దేవాలయ సందర్శన.

★ సంకటహర చవితికి వినాయక హోమం (గుడిలో).

★ కెంపు, ముత్యం అస్సలు పనికిరావు.

★ సూర్య నమస్కారాలు నిత్యం చేయాలి.

★ ఆదిత్య హృదయం పారాయణ చేయండి.

★ మీ వివాహానంతరం జీవితంలో మంచి ఎదుగుదల వుంది.

★ కుడిచేతి మధ్యవేలికి ఇంద్రనీలం ధరించండి.

★ పడమర ముఖంలో వుండండి. అంతా సంతోషమే.

★★★

పేరు: రంపం నాగేశ్వరరావు (ఇంటిదగ్గర 'శివ' అని పిలుస్తారు.
పుట్టినతేది: 02-11-1990
పుట్టినసమయం: శుక్రవారం - ఉదయం 7 గంటలకు, అశ్వినీనక్షత్రం, కార్తీక పౌర్ణమి రోజున, 2వ పాదం.
జన్మస్థలం: ఉల్లిమేశ్వరం.

సమస్య: నేను థర్డ్ ఇయర్ బీ.కామ్ చదువుతున్నాను. అయితే చదువుపై పూర్తి ఏకాగ్రత చూపలేకపోతున్నాను. నాకు బద్ధకం, మతిమరుపు. నేను తక్కువగా మాట్లాడతాను. మొదలైన కారణాలున్నాయి. అలాగే ఎంత ప్రణాళికాబద్ధంగా చేద్దామనుకున్నా కుదరడం లేదు. మానసిక ఒత్తిడి అనుభవిస్తున్నాను. నేను ఒంటరిగా ఉండడానికి ఇష్టపడుతున్నాను అనిపిస్తుంది. మాది చాలా పూర్ ఫ్యామిలీ, చాలా అప్పులు ఉన్నాయి. అలాగే ప్రతి సంవత్సరం కరువుగానే ఉంటుంది. మా నాన్నగారు ఎంత కష్టపడినా దాని ఫలితం సున్నాగానే అవుతుంది. కాని నా విషయంలో అలా జరగరాదు. నా తండ్రి సంపాదించినది ఒకవంతు అయితే దానికి పది రెట్లు సంపాదించాలన్న ఆశ దృఢంగా ఉంది. అయితే నా భవిష్యత్తు చాలా ప్రణాళికా బద్ధంగా, ఎంతో కష్టపడి, ఉన్నతమైన గౌరవం, సిరిసంపదలు (మంచి ఉద్యోగం) మొదలగునవి సంపాదించాలి. సమాజంలో ఉన్నతమైన గుర్తింపు రావాలి మా కుటుంబానికి పూర్తిగా కష్టాలు పోవాలి. నా కుటుంబం ఆనందంగా ఉండాలి. అందుకు తగు జాగ్రత్తలు తెలుపగలరు.

– రంపం నాగేశ్వరరావు

ఆలోచనలు ఎంతో పెద్దగా ఉన్నాయి. కానీ ఆచరణ చాలా ముఖ్యం. జ్యోతిషపరంగా లేని యోగాలు కేవలం రత్న ధారణ వల్లనో ఇంకేదో రకంగానో రానే రావు. మన జాతకంలో ముందు ఆ యోగాలుండాలి. మీకు 2015 దాకా శుక్రదశ నడుస్తున్నది. ఆ తరువాత రవి దశ 6 సం॥లు అయితే చాలా చాలా చాలా కష్టపడాలి. అనుకున్న గమ్యం చేరుకోవాలంటే ఈ క్రింది పరిహారాలు పాటించండి.

★ తూర్పు ముఖం పనికిరాదు.

★ ప్రతి ఆదివారం నవగ్రహ దేవాలయ సందర్శన చేయండి.

★ సుమంతో సుమంతో కార్తవీర్యార్జునాయ నమః నిత్యం గంటసేపు పఠించాలి.

★ ఎలాంటి రత్నాలు పనికిరావు.

★ చాలా చాలా కష్టపడితే... అదీ రవి దశ అయ్యాక మంచి స్థిరమైన జీవితం ఏర్పడే సూచనలు కనపడుతున్నాయి.

★★★

నన్ను చావలి వారు దత్తత తీసుకున్నారు. దత్తత తీసుకున్న పేరు చావలి లక్ష్మీనారాయణ. దత్తతకు ముందు పేరు అక్కిరాజు వెంకట ఆంజనేయులు. పుట్టినతేది: 06-07-1944 (తారణ నామ సంవత్సరం).
పుట్టినసమయం: రాత్రి 11 గం॥ 30 ని॥ నుండి 12 గంటల మధ్య. ఉత్తరాషాఢ నక్షత్రం. నా చిన్నతనం నుండి అనగా... 16 సంవత్సరాల నుండి నా పరిస్థితి అంతా ఒడిదుడుకులతోనే గడిచినది. నాకు నలుగురు ఆడ సంతానం. ఆ తరువాత నా కుమారుడు జన్మించినప్పటినుండి కొంత మార్పు వచ్చినది. నా రాబోవు భవిష్యత్తును తెలుపగలరని కోరుచున్నాను. – చావలి లక్ష్మీనారాయణ

మీ భవిష్యత్తు (ప్రస్తుతం మీ వయస్సు 68 కదా!) చక్కగావుంది. ఇప్పటిదాకా వున్నట్లే వుంటుంది. 2019 నుంచి 2021 దాకా ఆరోగ్యపరంగా జాగ్రత్తలు తీసుకుంటే చాలు.

పరిహారాలు: ★ కెంపు, నీలం, నవరత్నాలు, పచ్చ లాంటివి ఉంటే తీసెయ్యండి.

- డా. ఉదయపుగంటి పద్మజారాణి
జ్యోతిష్య వాస్తు పండితురాలు

---

మీ సందేహాలని క్లుప్తంగా (మనిషికి 1 ప్రశ్న మాత్రమే) ఈ క్రింది వివరాలు వ్రాసి పంపండి. (పుట్టిన తేదీ వివరాలు లేనివారు 108 లోగా ఒక సంఖ్య వ్రాసి పంపండి. ఇది ప్రశ్న పద్ధతి, మనిషికి ఒక్క ప్రశ్న మాత్రమే)

పేరు : ............................
పుట్టిన తేదీ : ............................
పుట్టిన సమయం : ......................
పుట్టిన వూరు (మండలం) : .............
ప్రశ్న : ............................

పై వివరాలతో కూడిన లెటర్‌ను ఈ క్రింది అడ్రస్‌కు పంపండి...

'జాతకం'
'సూర్య' ఆదివారం
సూర్యసౌధ, ప్లాట్ నెం: 22, రోడ్ నెంబర్: 5,
జూబ్లీహిల్స్, హైదరాబాద్-33,
ఫ్యాక్స్: 040 2360 0024
sunday@suryaa.com